
యాప్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, రమేష్ తదితరులు

దళితులను ఏకం చేసేందుకు యాప్

నల్లకుంట, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): దేశంతోపాటు ప్రపంచ దేశాలలో నివసిస్తున్న దళితులను ఏకం చేసేందుకు జై భీమ్ గ్లోబల్ కమ్యూనిటీ నెట్‌వర్క్ యాప్ ఆవిర్భవించిందని ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, యాప్ వ్యవస్థాపకుడు రమేష్ వెల్లడించారు. గురువారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ యాప్ టెక్నాలజీతో అన్ని రంగాలలో ప్రయోజనాలు పొందవచ్చన్నారు. రాజకీయాలకతీతంగా సేవా దృక్పథంతోనే యాప్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా దళితులపై జరుగుతున్న దాడులు, అణచివేత తదితర వాటిపై న్యాయం కోసం యాప్ సహకారంతో సీనియర్ న్యాయవాదుల సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. దళితులు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. విప్లవ్ గాంధీ, పవన్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లండి

బర్కత్‌పుర, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగిరి తీరుతుందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం బర్కత్‌పురలో నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు మోదీ పాలనను మరోసారి కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి త్రీడీ ప్రింటెడ్ విగ్రహం అందజేత



సీఎం రేవంత్‌రెడ్డికి త్రీడీ ప్రింటెడ్ విగ్రహాన్ని అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

రాంనగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు అడిక్‌మెట్ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు. జీఎన్. నాగేంద్రప్రసాద్, విశాల్‌రెడ్డి, రమేష్, ప్రవీణ్. షైనంతో తయారు చేసిన త్రీడీ ప్రింటెడ్ రేంత్‌రెడ్డి విగ్రహాన్ని గురవారం ముఖ్యమంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సి. రోహిణ్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, పాల్గొన్నారు.

అంబేడ్కర్, పూలే, జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం


మాట్లాడుతున్న జేబీ రాజు

రాంనగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి బాబుజగ్జీవన్‌రామ్, జ్యోతీరావు పూలే, అంబేడ్కర్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఐఏఎస్ విశ్రాంత అధికారి, అంబేడ్కరిస్ట్ జేబీ రాజు అన్నారు. గురువారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో అరుంధతీయ బంధు సేవా మండలి తెలంగాణ, ఏపీ బంధు సొసైటీల సంయుక్తాధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన జగ్జీవన్‌రామ్, పూలే, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంధు సొసైటీ హైదరాబాద్ అధ్యక్షుడు పల్లె వీరస్వామి, ఐఆర్‌టీఎస్ రిటైర్డ్ అధికారి భరత్‌భూషణ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నతానియేలు, అరుంధతీయ బంధు సేవా మండలి సెక్రటరీ జనరల్ సత్యేంద్ర కృష్ణ, ప్రధాన కార్యదర్శి డి. పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


భోలక్‌పూర్ బడీ మసీదులో సామూహిక ప్రార్థనల్లో ముస్లింలు


అంబర్‌పేట ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


భోలక్‌పూర్‌లో ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ అనిల్‌కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి అరవింద్‌కుమార్‌యాదవ్


ముషీరాబాద్‌లో ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్ తదితరులు

ఈద్ ముబారక్

ముషీరాబాద్/అంబర్‌పేట జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): ముషీరాబాద్, అంబర్‌పేట నియోజకవర్గాల్లో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ముస్లింలు మసీదులు, ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.


కవాడిగూడలో ఉస్మానియా మసీదు వద్ద ప్రార్థనల అనంతరం శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ముస్లింలు


అడిక్‌మెట్‌లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నాగేష్ ముదిరాజ్


గాంధీనగర్ వాల్మీకీనగర్‌లో బీజేపీ మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ మహమూద్‌ను సన్మానిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్


ముషీరాబాద్‌లో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్


అంబర్‌పేటలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


భోలక్‌పూర్ బడీ మసీదు వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న చిక్కడపల్లి ఏసీపీ రమేష్‌కుమార్, ముషీరాబాద్ సీఐ నిరంజన్

బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా


కవాడిగూడ జ్యోతినగర్‌లో జీపు యాత్రలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, కార్పొరేటర్లు రచనశ్రీ, పావని తదితరులు

కవాడిగూడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆ పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం అభ్యర్థి జి. కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కవాడిగూడ డివిజన్‌లో గాంధీ నగర్ బ్రిడ్జి, ఎల్ఐసీ కాలనీ, అంబేడ్కర్‌నగర్, పీఎన్ చారి బస్తీ, గగన్‌మహల్, మునిసిపల్ క్వార్టర్స్, జ్యోతి నగర్ చౌరస్తాలలో కార్పొరేటర్లు జి. రచనశ్రీ, పావని వినయ్‌కుమార్‌తో కలిసి జీపు యాత్ర నిర్వహించారు. గగన్‌మహల్‌లో ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్ కుటుంబసభ్యులు కిషన్ రెడ్డికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన జ్యోతీరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి బీజేపీని గెలిపించాలని కోరాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు జి. వెంకటేష్, పరిమళ్ కుమార్, రంగరాజ్‌గౌడ్, ముషీరాబాద్ కన్వీనర్ ఎం. రమేష్‌రాం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంసీ మహేందర్‌బాబు. ఎ. ప్రభాకర్ గంగపుత్ర పాల్గొన్నారు.

సెలవు తీసుకోకుండా పనిచేసిన వ్యక్తి మోదీ

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఒక్కరోజు సెలవు తీసుకోకుండా ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి మోదీ అని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీనగర్ డివిజన్‌లో జీపుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా కష్టకాలంలో పేదలు ఇబ్బందులు పడకుండా ప్రవేశపెట్టిన ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వందరోజులు దాటినా రైతురుణమాఫీ, నిరుద్యోగ భృతి, మహిళలకు రూ. 2500 తదితర హామీలను నెరవేర్చలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి, కుంభకోణాలమయంగా మారుతుందని విమర్శించారు. బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, వీఎస్టీ రాజు, సత్తిరెడ్డి, ఎండీ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

'సమరశీల రైతాంగ పోరాటాలు చేయాలి'

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ స్ఫూర్తితో సమరశీల రైతాంగ పోరాటాలు చేయాలని కిసాన్‌సభ జాతీయ సహాయ కార్యదర్శి టి సాగర్ పిలుపునిచ్చారు. కిసాన్‌సభ 89వ ఆవిర్భావం సందర్భంగా గురువారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర కార్యాలయం వద్ద కిసాన్‌సభ జెండాను సీనియర్ నేత సారంపల్లి మల్లారెడ్డి ఎగురవేశారు. సాగర్ మాట్లాడుతూ.. కేంద్రం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాల పట్ల సమరశీల పోరాటాలకు సన్నద్ధమవుతామన్నారు. జంగారెడ్డి, ప్రసాదరావు, శోభన్, కిషోర్, బ్రహ్మం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): వివేక్‌నగర్‌లో ఆంజనేయస్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయప్రాంగణంలో మంటపారాధన నిర్వహించారు. సాయంత్రం అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి కల్యాణం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఈవో దేవనాథం పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి చర్యలు


మాట్లాడుతున్న సాయికుమార్

రాంనగర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. గురువారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సాయికుమార్‌కు ఆత్మీయ సత్కారం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్యకారులు, సహకార సంఘాలకు అండగా ఉంటుందన్నారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ నాయకులు సురేష్, కొప్పు పద్మ, సత్యనారాయణ, నర్సయ్య, ప్రవీణ్, పరమేశ్వర్ పాల్గొన్నారు.


ముషీరాబాద్‌లో జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్


అంబర్‌పేటలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తదితరులు


అంబర్‌పేటలో జ్యోతీరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ వి.హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు


అంబర్‌పేటలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య తదితరులు

జ్యోతీరావు పూలేకు ఘన నివాళి


ముషీరాబాద్ చౌరస్తాలో జ్యోతీరావు పూలేకు నివాళులర్పిస్తున్న బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు పూసరాజు, బీజేపీ కన్వీనర్ రమేష్‌రాం, జాయింట్ కన్వీనర్ మహేష్‌కుమార్


కవాడిగూడలో జ్యోతీరావు పూలేకు నివాళులర్పిస్తున్న న్యాయవాదుల జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి తదితరులు


టీడీపీ నగర కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పి. సాయిబాబా, ప్రధాన కార్యదర్శులు నల్లెల కిషోర్, బాల్‌రాజ్‌గౌడ్, నాగు నగేష్

ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో జ్యోతీరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు పూలే విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా విద్యతోనే అభివృద్ధి సాధ్యమని గుర్తించిన మహనీయుడు జ్యోతీరావు పూలే అని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన తన జీవితాన్ని త్యాగం చేశారని శ్లాఘించారు.


అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో పూలేకు నివాళులర్పిస్తున్న మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తదితరులు


చిక్కడపల్లిలో బీసీ దళ్ కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న దండ్ర కుమారస్వామి తదితరులు


బాగ్‌లింగంపల్లిలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న తెలంగాణ ప్రజా సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, టి. స్కైలాబ్‌బాబు


అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్


అంబర్‌పేటలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ కిషోర్‌గౌడ్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి పోలే నిరంజన్ తదితరులు


గాంధీనగర్ డివిజన్ జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ వద్ద మునిసిపల్ కార్మికులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి గుండు జగదీశ్‌బాబు తదితరులు


బర్కత్‌పురలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న తెలంగాణ ఓబీసీ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు దానకర్ణచారి తదితరులు